ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H. 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 8 :: సంచిక 305 | విజయవాడ, మే 7, 1968 మంగళవారం | 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	పేపెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

కంప్యూటర్ పెండ్లి

లింక్‌పెయిటె, ఇంగ్లండ్, మే 6 — కంప్యూటర్ ద్వారా పరిణయమాడిన మాజీ దక్షిణాఫ్రికా దౌత్యోద్యోగి ఆయన బ్రిటిష్ ప్రేమికురాలు తమ ఆనందమయ జీవితాన్ని ప్రారంభించారు.

బ్రిట్జ్‌బిడోర్, ఎలిజబెత్ వివాహానికి అన్నివిధాల తగిన వారని కంప్యూటర్ నిర్ణయించగా వారు శనివారంనాడు యార్క్‌షైర్ గ్రామంలో పెండ్లి చేసికొన్నారు. తనకు తానుగా ఎన్నుకొన్న వ్యక్తికి ఇంతకంటె ఉత్తమ యువతిని తాను పరిచయపుండకపోవటం బ్రిట్జ్‌బిడోర్ సంతోషాన్ని వెలిబుచ్చాడు.

తిమ్మా రెడ్డి వ్యవహారం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నివేదిక పార్లమెంటుకు సమర్పణ

పత్రిక గోష్ఠికి హాజరైన ఏడుగురు విలేకరుల ప్రకటనలను కూడా పంపినట్టు హోంమంత్రి వెల్లడి

చర్చకు తేదీని సభా కార్యక్రమాల సలహా సంఘం నిర్ణయించగలదని స్పీకర్ వివరణ

న్యూఢిల్లీ, మే 6 — హరిజనులపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మా రెడ్డి చేసినట్టు చెప్పబడుతున్న వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి పంపిన నివేదికను హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు పార్లమెంటు ఉభయ సభలకు సమర్పించారు.

ఈ నివేదికతో పాటు శ్రీ తిమ్మారెడ్డి ఏప్రిల్ 22వ తేదిన శ్రీతిమ్మారెడ్డి ఇంటర్వ్యూకి హాజరైన ఏడుగురు విలేకరుల ప్రకటనలను కూడా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పంపారు.

ఆ వ్యాఖ్యలను ఖండించిన అన్ని పత్రికలను ఎండగడుతున్నారు. వీటిపైనటి ఒక గోష్ఠిలో శ్రీ తిమ్మారెడ్డి చేసిన ప్రసంగంపై సభ్యులు ఒక అంచనాకు రావడానికి అవకాశం వుండాలనని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణలో పేర్కొన్నట్టు శ్రీ చవాన్ తెలియజేశారు.

శ్రీ చవాన్ తన ప్రకటన పూర్తి చేసిన మెంటనే కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. హెచ్ బొనవాన్ సలహాపై ఇది రాష్ట్రాంగం ప్రాధాన్యం రక్షణ కల్పించబడిన ఒక ప్రధానమైన విషయానికి సంబంధించినది కాబట్టి దానిలో వివాదాంశాలను కనుగొనడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి నాయ. త్వాన ఒక విచారణ సంఘాన్ని ఏర్పాటుచేయాలని కోరారు.

నేటి వాయిదాతం లోకసభ కార్యక్రమాల సలహా సంఘం సమావేశమై ఈ సమస్యపై చర్చకు తేదీని నిర్ణయించగలదని స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఈ లోపుగా హోం మంత్రి అందజేసిన నివేదికను సభ్యులు పరిశీలించవచ్చునని ఆయన అన్నారు.

రాజ్యసభకు సమర్పణ

ముఖ్యమంత్రి నివేదికను శ్రీ చవాన్ రాజ్యసభకు సమర్పిస్తూ దానిపై సభవారు తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చునని అన్నారు.

మంత్రివదిని నుంచి పైదొలగ వలసిందిగా తిమ్మారెడ్డికి కోరారా? లేదా అని కొంతమంది సభ్యులు ప్రశ్నించారు.

శ్రీ భూపేష్ గుప్తా మాట్లాడుతూ తన పార్టీ సభ్యుల పక్షాన దీనిపై ఒక ప్రకటన చేశారని, దాన్ని కూడా సభ్యులకు అందజేయాలని కోరారు.

శ్రీ తిమ్మారెడ్డిపై వచ్చిన ఆరోపణలలో విజంలేదని ముఖ్యమంత్రి పేర్కొన్నట్టు కొన్ని వార్తా పత్రికలు ప్రచురించినవి అయిన అన్నారు.

ఈ సమస్యను హోం మంత్రి దర్యాప్తు చేయగలరని అనుకుంటున్నారని. ఇప్పటి పరిస్థితి దీనిపై హోంమంత్రి అభిప్రాయాలను సభవారికి తెలియజేయాలని శ్రీ గుప్తా అన్నారు.

మరికొంతమంది ప్రతిపక్ష సభ్యులు ఈ సమస్యపై చర్చ జరగాలని కోరారు.

సభ్యులు నోటీసులను పరిశీలించిన తర్వాత దానిపై చర్చను అనుమతి తెలిపి విచారణ జరపనని చైర్మన్ శ్రీ ఎం. ఎ. గణి చెప్పారు.

ముఖ్యమంత్రికి శ్రీ తిమ్మారెడ్డి లేఖ

పత్రికలలో వచ్చిన వార్తలను ఖండిస్తూ శ్రీ తిమ్మారెడ్డి ముఖ్యమంత్రికి మే మూడవ తేదిన ఒక లేఖ వ్రాశారు.

తాను చేసినట్టు ఆరోపిస్తూ అట్టి వార్త వేయబడినందుకు తాను బాధపడుతున్నానని శ్రీ తిమ్మారెడ్డి పేర్కొన్నారు. దాని ఆధారంగా అలుసుకొని కుండానే దాన్ని వార్తా పత్రికలలో చర్చకు పెట్టడం విచారకరమని కూడా ఆయన ఆ లేఖలో వ్రాశారు.

హరిజనుల పట్ల ఫిర్యాదులు తాను చేసిన వైనాన్ని శ్రీ తిమ్మారెడ్డి ఆ సందర్భంలో ప్రజల కి అర్థమయ్యేలా గ్రామాలలో దొంగతనాలు గురించి తాను మామూలుగా వ్యాఖ్యానించినట్టు ఆయన అన్నారు.

గ్రామాలలో దొంగతనం చేసినవాడు దొరికితే అలాంటి వారి శిక్ష ఏ విధంగా వుండాలి అని ఆయన అన్నారు.

అంతేకాక అప్పుడు హరిజనులపట్ల అనుచితంగా వ్యవహరించగా, వారు అప్పులు తీర్చకపోవడం అనేదానికి అర్థంగా తాను అనలేదని శ్రీ తిమ్మారెడ్డి ఆ లేఖలో పేర్కొన్నారు.

తాను అప్పులవారికి పూర్తిగా ఉన్నప్పుడు వారిలో ఎవరైనా ఎలిగిరి పంచడం లేదు అని అర్థం కలిగేలా వున్నదని అంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి తన లేఖలో పేర్కొన్నారు.

పత్రికలకు ఇంటర్వ్యూకు హాజరైన మిత్రులవారు తాను చెప్పినదు చెప్పకపోయిన ప్రకటనను ప్రచురించలేదని "నేను చెప్పినదంతా చెయ్యక ప్రకటనను ప్రచురించడంలో అంతరాలం చేయబడ్డ విధంగా వివరించినవిషయం లేదనుకుంటాను" అని శ్రీ తిమ్మారెడ్డి పేర్కొన్నారు.

"వ్యక్తిగతంగా నాపై దాడి తీయడానికి జరిగిన ప్రయత్నమే ఇది అని కూడా శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

"నా సిద్ధాంతాలు, నిర్మాణాలు గురించి

(మిగతా 5 వ పేజీలో)

బసవేశ్వరుని ఎనిమిదవ శతాబ్ది ఉత్సవాలను ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయి హైదరాబాదులో మొన్న ప్రారంభించారు

లోకంతీరు

"మన ఇంట్లో తోకలులేని ఎలికలు ఎక్కువయ్యాయేమిటో?"

"మెడ్రాసు నుంచి వచ్చి పడుతున్నాయి. అక్కడ ఎలికతోకలతో వాచీ స్ట్రాపులు తయారు చేస్తున్నారటగా?"

బ్యాంకింగ్ బిల్లుకు సెలక్టు కమిటీ సవరణలు

ఉద్యోగుల ప్రదర్శనల నిరోధానికి సంబంధించిన నిబంధనలో మార్పు

న్యూఢిల్లీ, మే 6 — బ్యాంకింగ్ కంపెనీ కార్యాలయం వున్న భవనం ఆవరణలోగాని, ఆ భవనానికి పది మీటరు దూరంలోగాని కేకలు వేయడం, నినాదాలు చేయడం వంటి ప్రదర్శనను నిషేధిస్తూ 1967 బ్యాంకుల బిల్లులో గల నిబంధనను నెరకు కమిటి సవరించింది.

ఈ నిబంధనకు బ్యాంకి ఉద్యోగులు తీవ్ర అభ్యంతరం తెలిపారు.

బ్యాంకు కార్యాలయంలో మామూలు పనిని నిరోధించడానికి ఉద్దేశించిన ప్రదర్శనలను మాత్రమే నిషేధించడానికి వీలుగా ఈ బిల్లును సెలక్టు కమిటి సవరించింది.

బ్యాంకి కార్యాలయం వున్న భవనం వెలుపల ప్రదర్శనలు నిషేధాన్ని తొలగించడానికి వీలుగా ఈ నిబంధన సవరించారు.

రిజర్వుబ్యాంకి అధికారులను అమలు జరపడంలో బ్యాంకి అధికారులు ఎక్కువగా పనిచేసే ఒకటిన్నర పట్టణాలలో ఆ బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చునని కూడా సెలక్టు కమిటి సూచించింది.

ఇంతకుముందు వున్న నిబంధన ప్రకారం రిజర్వుబ్యాంకి అధికారులను అమలు జరపడంలో బ్యాంకి అధికారులను ప్రభుత్వ సిబ్బంది మాత్రమే దాన్ని కేంద్రప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చునని కూడా సెలక్టు కమిటి సూచించింది.

గన్నవరం ఉపఎన్నిక

శ్రీ కొరాన వెంకటరత్నం పోటీ

హైదరాబాదు, మే 6 — ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొరాన వెంకటరత్నం గన్నవరం ఉపఎన్నికలో పోటీ చేస్తారు.

ఆయన తన నామినేషన్ పత్రాలను సంబంధిత అధికారికి అందజేశారు.

ఆయన తన నామినేషన్ పత్రాలను ఎల్లుండి ఉపసంహరించుకోవలసి వుంటుంది.

సైగాన్‌లో, దాని పరిసర ప్రాంతాలలో

తీవ్రతీవ్రమైన సంకుల సమరం ప్రజ్వలన

ఆదివారం సంఘర్షణలలో 160 మంది వియత్కాంగ్ సైనికుల మరణం

టాన్‌సన్‌హుత్ విమాన స్థావరంపై గెరిల్లాల రాకెట్ దాడి

సైగాన్, మే 6 — సైగాన్‌లోను, దాని పరిసర ప్రాంతాలలోను నేడు దారుణమైన వీధి పోరాటం చెలరేగింది. నిన్న జరిగిన సంఘర్షణలలో 160 మంది వియత్కాంగ్‌లు మరణించారు.

నగరంలో నేడు రెండవ రోజున తీవ్రతరమైన అల్పమైనవని. శేషభాగంలోనూ కొన్ని సృష్టించబడగా ఇన్నవని దక్షిణ వియత్నాం ప్రతినిధి పేర్కొన్నారు.

సైగాన్‌పై ఇరువైపుల కల వియత్కాంగ్ స్థావరాలపై అమెరికా, దక్షిణ వియత్నాం విమానాలు బాంబులు వేయడంతో సైగాన్ నగరం సంక్షుభితమైంది.

కర్నల్ కువాంగ్ మృతి

సైగాన్, మే 6 — వియత్కాంగ్ రాకెట్ దాడులు నేడు జరిపిన దాడిలో టాన్‌సన్ నుటారి స్థావరం ప్రధానాధికారి కర్నల్ లూకోస్ కువాంగ్ మరణించినట్టు వియత్నామీస్ ఎమానదికం ప్రతినిధి చెప్పారు.

సైగాన్‌లో నేడు వీధిపోరాటం ప్రజ్వలించిన సంకుల సమరంలో ముగ్గురి న్యూస్ ఫొటోగ్రాఫర్లు గాయపడ్డారు.

సైగాన్ పరిసర ప్రాంతాలలో కర్ఫ్యూ విధించారు. ఇప్పటికి పరిస్థితి దీనిపై హోంమంత్రి అభిప్రాయాలను సభవారికి తెలియజేయాలని శ్రీ గుప్తా అన్నారు.

మరికొంతమంది ప్రతిపక్ష సభ్యులు ఈ సమస్యపై చర్చ జరగాలని కోరారు.

సభ్యులు నోటీసులను పరిశీలించిన తర్వాత దానిపై చర్చను అనుమతి తెలిపి విచారణ జరపనని చైర్మన్ శ్రీ ఎం. ఎ. గణి చెప్పారు.

ముఖ్యమంత్రికి శ్రీ తిమ్మారెడ్డి లేఖ

పత్రికలలో వచ్చిన వార్తలను ఖండిస్తూ శ్రీ తిమ్మారెడ్డి ముఖ్యమంత్రికి మే మూడవ తేదిన ఒక లేఖ వ్రాశారు.

తాను చేసినట్టు ఆరోపిస్తూ అట్టి వార్త వేయబడినందుకు తాను బాధపడుతున్నానని శ్రీ తిమ్మారెడ్డి పేర్కొన్నారు. దాని ఆధారాలను అలుసుకొని కుండానే దాన్ని వార్తా పత్రికలలో చర్చకు పెట్టడం విచారకరమని కూడా ఆయన ఆ లేఖలో వ్రాశారు.

హరిజనుల పట్ల ఫిర్యాదులు తాను చేసిన వైనాన్ని శ్రీ తిమ్మారెడ్డి ఆ సందర్భంలో ప్రజలకి అర్థమయ్యేలా గ్రామాలలో దొంగతనాలు గురించి తాను మామూలుగా వ్యాఖ్యానించినట్టు ఆయన అన్నారు.

గ్రామాలలో దొంగతనం చేసినవాడు దొరికితే అలాంటి వారి శిక్ష ఏ విధంగా వుండాలి అని ఆయన అన్నారు.

అంతేకాక అప్పులవారి హరిజనులపట్ల అనుచితంగా వ్యవహరించగా, వారు అప్పులు తీర్చకపోవడం అనేదానికి అర్థంగా తాను అనలేదని శ్రీ తిమ్మారెడ్డి ఆ లేఖలో పేర్కొన్నారు.

తాను అప్పులవారికి పూర్తిగా ఉన్నప్పుడు వారిలో ఎవరైనా ఎలిగిరి పంచడం లేదు అని అర్థం కలిగేలా వున్నదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి తన లేఖలో పేర్కొన్నారు.

పత్రికలకు ఇంటర్వ్యూకు హాజరైన మిత్రులవారు తాను చెప్పినదు చెప్పకపోయిన ప్రకటనను ప్రచురించలేదని "నేను చెప్పినదంతా చెయ్యక ప్రకటనను ప్రచురించడంలో అంతరాలం చేయబడ్డ విధంగా వివరించినవిషయం లేదనుకుంటాను" అని శ్రీ తిమ్మారెడ్డి పేర్కొన్నారు.

"వ్యక్తిగతంగా నాపై దాడి తీయడానికి జరిగిన ప్రయత్నమే ఇది అని కూడా శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

"నా సిద్ధాంతాలు, నిర్మాణాలు గురించి

(మిగతా 5 వ పేజీలో)

ప్రధాని ఇందిర సిక్కిం పర్యటన ముగింపు

గాంగ్‌టక్, మే 6 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సిక్కిం పర్యటన ముగించుకొని నేటి ఉదయం ఇక్కడనుంచి బయలుదేరి తిరిగి న్యూఢిల్లీ వెళ్ళారు. ఆమె సిక్కిం రాజధానిలో ఒక రోజు వున్నారు.

శ్రీమతి గాంధికి హెలికాప్టర్ విమానాశ్రయంలో సిక్కిం చౌగ్యాల్, గ్యాల్మో, భారత రాష్ట్రపతి అధికారి శ్రీ ఎన్. బి. మీనన్ వీడ్కోలు చెప్పారు.

శ్రీమతి గాంధి ఇక్కడి నుంచి బసులు దేశమందు అరుణాచల్ ప్రాంతాలలో కలపిస్తూ అసువత్రిపి. సైనిక శిబిరాన్ని సందర్శించారు. ఆమె రోగులతో మాట్లాడుతూ, దేశరక్షణకోసం సైనికులు ప్రదర్శించిన అసమాన ధైర్య సాహసాలను ప్రశంసించారు.

సైనిక యోధుల వీరోచిత చర్యలు భారత ప్రజలకు ప్రేరణాత్మకమైనవని ఆమె అభిప్రాయపడ్డారు.

రైళ్ళలో సరకు రవాణా రేట్ల పరిశీలన

సీనియర్ అధికారిని నియమించినట్టు రాజ్యసభలో స్టేట్‌మంత్రి ఘోష్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 6 — రైలుద్వారా గాక ఇతర మార్గాలద్వారా సరకు రవాణాకు కాగల వ్యయాన్ని, తదితర విషయాలను దృష్టిలో వుంచుకొని రైలుద్వారా సరకు రవాణా రేటును గురించి సీనియర్ రైల్వే ఉద్యోగి ప్రస్తుతం పరిశీలిస్తున్నారు.

రాజ్యసభలో శ్రీ ఎం.వి. భర్గవా అడిగిన ప్రశ్నకు రైల్వే శాఖ స్టేట్ మంత్రి శ్రీ పరిమల్ ఘోష్ సమాధానం చెబుతూ రోడ్డు రవాణావల్ల ఏర్పడిన సమస్యను పరిష్కరించుకొనడానికి రైల్వేలు పెక్కు చర్యలు గైకొంటున్నట్టు తెలియజేశారు.

వెయ్యి, పది, అంతకు వంటి కొన్ని సరకుల రవాణాను తరిగి రైల్వేలు పొందడానికి చేస్తున్న కృషి కొంతవరకు జయప్రదమైనదని ఘోష్ చెప్పారు.

మూవ్ ఎక్స్‌ప్రెస్ గూడ్సు ట్రైన్‌ను ప్రవేశపెట్టడం, మోటారు కార్లు రవాణాకు ప్రత్యేక సర్వీసులు, తూర్పు మండలం రైల్వేలో మార్కెటింగ్ సేల్స్ అర్గనైజేషన్‌ను ఏర్పాటుచేయడాన్ని గురించి కూడా మంత్రి ప్రస్తావించారు.

రైల్వేల ఛార్జీలను పరిశీలించడానికి అంబనాల సంఘం ఏర్పాటు చేసినట్టు ఒక కమిటీని ఎందుకు నియమించవలసి వచ్చిందని శ్రీ భార్గవ ప్రశ్నించారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 6 — విజయవాడలో నేటి ఉష్ణోగ్రత 114 ఫారన్‌హీట్ డిగ్రీలు.

ఇజ్రాయెల్, జోర్డాన్ దళాల మధ్య కాల్పులు

టెల్ అవీవ్, మే 6 — వెస్టర్న్ జోర్డాన్ ప్రాంతంలో నేడు ఇజ్రాయెల్ జోర్డాన్ దళాల మధ్య కాల్పులు జరిగాయి.

ఈ కాల్పులు దాదాపు 30 నిమిషాలు పేలు కొనసాగినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది.

లైసెన్సింగ్ విధానంపై దర్యాప్తు

కమిటీ నివేదిక జనవరిలో ప్రభుత్వానికి అందగలదట

న్యూఢిల్లీ, మే 6 — లైసెన్సింగ్ విధానంపై దర్యాప్తు జరుపుతున్న కమిటీ వచ్చే జనవరిలో అందగలదని పరిశ్రమల అభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ సభవారికి నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ సంఘం దాదాపు క్లిష్టమైన సమస్యలను పరిశీలించవలసి వున్నదని, అందువల్ల ఇదమిత్థం కాలం వ్యవధి ఎట్టిదిస్తుందో మంత్రి తెలియజేశారు.

ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ కమిటీ తాత్కాలిక నివేదిక సమర్పించాలని అభిలషిస్తే, ప్రభుత్వం పరిశీలించగలదని అన్నారు.

ఈ కమిటీ ఏర్పడినప్పటి నుంచి ఎన్ని మాసాలలో ఏదైనా ఎలా పూర్తిచేయగలరు? అని శ్రీ అర్జున్ అరోరా ప్రశ్నించారు.

ఈ కమిటీ ఇవ్వడానికి తొమ్మిదినెలలు పట్టగలదని సమాధానమిస్తే వాణిజ్య, పారిశ్రామిక, ఆర్థికవేత్తలతో చర్చలు జరపవలసి వస్తుందని మంత్రి అన్నారు.

భారత పర్యాటక పరిశ్రమల సమాఖ్య మాజీ అధ్యక్షుడు శ్రీ ఆదిరి చంద్ర పేర్కొన్న చిత్ర పటాన్ని అరవ లేదిన కలకత్తాలో కేంద్ర మంత్రి శ్రీ కె. కె. షా ఆవిష్కరించారు.

కెప్టెన్ సస్సన్ మృతి

యుద్ధ తంత్ర శిక్షణలో

పూనా, మే 6 — యుద్ధ తంత్ర శాలలో శిక్షణ పొందుతున్న మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసుకు చెందిన ఒక యువక మిలిటరీ ఆఫీసర్ కన్న హృదయవిదారక స్థితిలో మరణించారు.

కెప్టెన్ జె. ఇ. సస్సన్‌తోటి ఇతర అధికారులతో ధూమపానరహితమైనగదిలో కిటికీలు పూర్తిగా మూసివేసి కిటికీలో ఒక భాగం. అయితే పిడిపిన్నంచింది. అందరు సక్రమంగా బయటకు రాగలిగారు. శ్రీ సస్సన్ అక్కడి చిక్కుకుపోయారు.

శ్రీ సస్సన్‌ను అపస్మారక స్థితిలో బయటకు తీసారు. ఆయనను ఆత్యాధునిక యుద్ధ సైనిక లాంఛనాలతో ఈ అంత్యక్రియలు జరిగినాయి.

కెప్టెన్ సస్సన్‌కు ఇరవై ఆయిదు సం. అవివాహితుడు. కాశ్మీరుకు చెందిన వ్యక్తి.

కొత్త పది రూపాయల నోట్లు

న్యూఢిల్లీ, మే 6 — త్వరలో కొత్త పదిరూపాయల నోట్లు తీసుకొస్తున్నట్టు ఆర్థిక ప్రధాని నేడు లోకసభలో వెల్లడించారు.

రూపాయి నోటుకు, కొత్త పదిరూపాయల నోటుకు రంగులలో ఇంకా తేడా వుంటుందని, అంటే గుర్తించడం సులభం కాగలదని ఆయన అన్నారు.

ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీకి ఆరుగురు సభ్యులు

రామచంద్రారెడ్డి, వి. బి. రాజు, రఘురామయ్య ప్రభృతుల నియామకం

హైదరాబాదు, మే 6 — ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ప్రదేశ్ ఎలక్షన్ కమిటీకి ఆరుగురు సభ్యులను నామినేట్ చేశారు.

వారిలో శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, శ్రీ జె. చెన్నారావు, శ్రీ తోట రామస్వామి, శ్రీ కె. రఘురామయ్య, శ్రీ సి. అమృతరెడ్డి, శ్రీ వి. బి. రాజు వున్నారు.

భారీగావున్న మరి మూడు స్థానాలకు సైనారిటి వర్గాలకు ప్రాతినిధ్యమివ్వడం ద్వారా త్వరలోనే భర్తీ చేయనున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రదేశ్ ఎలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి, పి. సి. సి. అధ్యక్షులు (వర్కింగ్ ప్రెసిడెంటు) సభ్యులు, పార్లమెంటు సభ్యులు వుంటారు.

ఈ కమిటీకి సభ్యులను నామినేట్ చేసే అధికారాన్ని ముఖ్యమంత్రికి అప్పగిస్తూ గత నెలలో ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తీర్మానించింది.





1968 మే 7 మంగళవారం
శ్రీ కీలకనామ సంవత్సర
వైశాఖ శుద్ధ నవమి
నవమి : ఉ॥ 10.57 మఘ : సా॥ 2.34
వర్జ్యం : రా॥ 10.21 నుంచి 11.55 వరకు

1968 మే 8 బుధవారం
శ్రీ కీలకనామ సంవత్సర
వైశాఖ శుద్ధ దశమి
దశమి : ఉ॥ 9.42 పుష్య : సా॥ 1.56
వర్జ్యం : రా॥ 8.43 నుంచి 10.18 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

మధ్యప్రదేశ్

మధ్యప్రదేశ్‌లో సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వం ప్రస్తుతానికి రాజకీయ సంక్షోభం నుంచి తప్పించుకున్నట్టు తోస్తుంది. అయినా, దాని భవితవ్యం ఎప్పటికప్పుడు అనుమానం కలిగిస్తూనే వుంటుంది.

శ్రీ జి ఎన్. సింగ్ నాయకత్వాన వున్న ప్రభుత్వం సిద్ధాంత విషయాలలో ఎట్టి పొంతన లేని పార్టీలతో కూడినది. బెంగాల్, హరియానా, బీహార్, యు. పి. మొదలైన చోట్ల కాంగ్రెసేతర మిశ్రమ ప్రభుత్వాలు ఏ విధంగా నవి చేశాయో, అవి అనుదినం ఎట్టి ఒడుదుడుకులకు లోనౌతూ కొనసాగాయో, చివరికి ఏ విధంగా అంత మొందాయో అందరికి తెలిసినదే. మధ్యప్రదేశ్‌లో పదినెలలుగా కొనసాగుతున్న మిశ్రమ ప్రభుత్వం కూడా అదేవిధంగా ఒడుదుడుకులకు లోనౌతున్నది. కాని, తక్కిన చోట్లవలె అంత బలహీనంగా లేదన్న భ్రమ కలిగించింది.

అయితే, ఇటీవల దానిలో కూడా బలహీనతలు పొడచూపాయి. ఎస్. ఎస్. పి., జన సంఘ్ లోక్ సేవక్‌దళ్ పార్టీలకు చెందిన మంత్రులు కిచ్ సత్యాగ్రహంలో పాల్గొనడానికి గాను మంత్రివర్గం నుంచి నిష్క్రమించడానికి సిద్ధపడ్డారు. మంత్రులైనవారు చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాలొనాలని అభిలషించేట్టయితే ముందు తమ పదవులకు రాజీనామా ఇవ్వడం మంచి పద్ధతే. ఇది హర్షించదగినదే కాని వారు నిష్క్రమించ నిర్ణయించడానికి కచ్ సత్యాగ్రహం ఒక్కటే కారణమా అన్న ప్రశ్న లేకపోలేదు. ముఖ్యమంత్రి శ్రీ జి. ఎన్. సింగ్‌తో వచ్చిన విభేదాలే దీనికి కారణం కావచ్చునని వదంతులు వచ్చాయి.

ఇంతేకాక, శ్రీ జి. ఎన్ సింగ్‌కూడా సంయుక్త విధాయక్‌దళ్ నుంచి తప్పుకుని కాంగ్రెసులో తిరిగి చేరదలుస్తున్నారని వుకార్లు వచ్చాయి. వీటిలో ఎంతవరకు నిజం వున్నదో తెలియదు కాని, పైకిమాత్రం ఆయన చాలా ధీమాగా ప్రవర్తించారు. తన మంత్రివర్గంలో ఎట్టి విభేదాలు లేవని, దాన్ని ఎట్టి సంక్షోభం ఎదుర్కొనడం లేదని ఆయన ప్రకటించారు. మంత్రులు గణనీయమైన సంఖ్యలో ఏదో సత్యాగ్రహం వలకపెట్టుకుని మంత్రివర్గాన్ని విడిచిపోతుంటే, దాన్ని సంక్షోభ సూచనగా కాక, సాధారణ వ్యవహారమైనట్టు ఆయన చిత్రించినా ఎవరు నమ్ముతారు?

కాంగ్రెసులో తాను తిరిగి చేరే ప్రసక్తి ప్రస్తుతం లేదని, శ్రీ సింగ్ ప్రకటించారు. బహుశా, అందని ద్రాక్షపళ్లు పులుపు అన్న రీతిగా, ఆయనకు కాంగ్రెసులో తిరిగి ప్రవేశం దుర్లభమై ఈ రీతిగా ప్రకటించి వుండవచ్చు.

ఏమైనా, ముఖ మంత్రి, దళ్ నాయకురాలైన, గ్వాలియర్ రాజమాత, జనసంఘం అధ్యక్షుడు శ్రీ బాజ్‌పాయ్‌ల మధ్య జరిగిన సంభాషణల ఫలితంగా సంక్షోభానికాశం ప్రస్తుతానికి తొలగిపోయినట్టు కనిపిస్తున్నది. మంత్రివర్గం నుంచి వెడలినవారు తిరిగి చేరగలరని ఆశిస్తున్నట్టు శ్రీ జి. ఎన్. సింగ్ ప్రకటించారు. ఇది ఒకవేళ జరిగినప్పటికి, ఈ సయోధ్య ఎంతకాలం నిలుస్తుందనేది అనుమానాస్పదమే.

అగ్నిప్రమాదాలు

విజయవాడలో తిరిగి అగ్నిప్రమాదాల సీజను ప్రారంభమైందా? ఆదివారంనాడు పట్టణంలో జరిగిన పెద్ద అగ్నిప్రమాదం ఈ భయాన్ని కలిగిస్తున్నది.

ఉన్నట్టుండి ఎండలు కూడా ముదిరాయి. సాధారణంగా విజయవాడకు ఎండలు కొంచెం ముందుగానే విచ్చేస్తాయి, మార్చి చివరి రోజుల నుంచే చురుక్కుమనడం ప్రారంభిస్తుంది. ఏప్రిల్ నెల చైత్రమాసమని పేరే కాని, గ్రీష్మంతో సమానంగా వుంటుంది.

ఈ సారి ఎండువల్లనో మార్చి, ఏప్రిల్ నెలలు సుఖంగానే గడిచిపోయాయి. మే నెల ప్రవేశించినా ఎండలు పెద్ద బాధ అనిపించలేదు. ఈ ఏడాది చేసవి తీవ్రత అంతగా వుండదేమోనని కూడా అనిపించింది. కాని, వున్నట్టుండి మొన్న మూడవ తేదీ నుంచి సూర్యుడు తన ప్రతాపం చూపడం ప్రారంభించాడు. ఉష్ణోగ్రత 114 డిగ్రీల వరకు వెడుతున్నది. పడగడ్డులు రాత్రి వేళలలో కూడా తగ్గడం లేదు.

ఎండలతోపాటు విజయవాడలో అగ్నిప్రమాదం కూడా సంభవించింది. పటణమధ్యంలోని ఒక పేటలో 67 గృహాలు పరుసు మప్రీతి అయి, సుమారు 125 కుటుంబాలు నిరాశ్రయమైనాయి. నలభై వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. అదే రోజున వరొక ప్రమాదంలో అయిదు గృహాలు బూది అయినాయి.

మొదటిసారిగా 1964లో విజయవాడలో పెద్ద ఎత్తున ప్రమాదాలు జరిగాయి. తిరిగి ఒక ఏడాది కొంత తెరపి ఇచ్చి 1966 లో జరిగాయి. మరుసటి ఏడాది అంత పరవాలేదనిపించింది. ఈ ఏడాది ఏ విధంగా వుంటుందో తెలియదు. ఈ ప్రమాదాలు పౌరుల అజాగ్రత్తవల్లనే సంభవిస్తున్నాయో, మరికారణం వల్లనో తెలియదు. కారణమేదైనా ప్రజలు అప్రమత్తులై వుండాలనడంలో సందేహం లేదు. అందులో వడగడ్డులు తీవ్రంగా పీస్తున్నందున ప్రమాదాలు ప్రారంభం కావడానికి, అవి వ్యాపించడానికి ఎంతైనా అవకాశం వున్నది.

1964నాటి ప్రమాదాల తర్వాత సులభంగా అంటుకొనడానికి వీలులేని సామగ్రిని గృహనిర్మాణాలకు సరఫరా చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి వచ్చింది. ఆ ఆలోచన కొంత వరకు అమలుజరిగి వుండవచ్చు కాని, అది చాలునా? భారీఎత్తున జరిగవలసిన అవసరం లేదా?

మొన్నటి అగ్నిప్రమాదంలో పట్టణంలోని ఏలూరు కాల్వలో నీరు వుండడం అగ్నిమాపక దళంవారికి ఎంతో సహాయకారి అయింది. అన్నిచోట్ల నీరు అందుబాటులో వుండదు. కనుక, కాల్వలలోనైనా నీరు వుంటే ప్రమాద వ్యాప్తి నివారణ సులభం కాగలదు. ఇది మామూలుగా కాల్వలను కట్టివేసే సమయం. కాని, అగ్నిప్రమాదాల భయం దృష్యా పటణం మేరకైనా మూడు కాల్వలలోను నీరుండేట్టు చూడడం మంచిదేమో. అటు కాల్వల మరమ్మతులకు ఇబ్బంది కలుగకుండాను, ఇటు కొంత మేరకైనా నిటిని నిల్వచేయడానికి వీలుగాను ఏదైనా పద్ధతిని అధికారులు ఆలోచించగలరా?

సోమరసం

వేదఋషులు కీర్తించిన సోమరసం చాలా కాలంగా వాడుకనుంచి పోయింది. దాన్ని ఈమధ్య న్యూఢిల్లీకి చెందిన డాక్టర్ నారాయణదాస్ అష్టాంగయోగి అనేవారు తిరిగి కనుగొన్నారట.

ఋగ్వేదంలో సోమరసాన్ని ఎన్ని విధాలుగా గానం చేశారో చెప్పలేము. దాన్ని అమృతం అన్నారు. అది త్రాగినవారికి చావు రాదట. మనలితనం, రోగం రావట. కుంటివారికి నడక, గ్రుడ్డివారికి చూపు వస్తాయట. మంచి ఉత్తేజం కలుగుతుందట.

సోమరసం ముఖ్యంగా దేవతల పానీయం. వారిలో కూడా ఇంద్రుడికి మరీ ప్రీతికరమైన పానీయం. రాక్షసులతో యుద్ధాలకు వెళ్లేముందు దాన్ని సమృద్ధిగా పుచ్చుకునేవాడట సాధారణంగా అతడు మోతాదును మించి పుచ్చుకుని, ఆ నిషాలో తన ప్రతాపాన్ని గురించి అతిగా చెప్పుకుని విర్ర వీగేవాడట.

దేవతలే త్రాగగాలేనిది ఋషులు సోమరసాన్ని ఆస్వాదించడంలో ఆశ్చర్యం ఏముంది? యజ్ఞయాగాది క్రతువులలో దాన్ని పరివిధాగానే ఉపయోగించేవారు. "మేము సోమపానం చేశాము. మృత్యువును జయించాము. దేవతలను దర్శించాము. ....." అని అర్థం వచ్చే మంత్రాలు ఋగ్వేదంలో వున్నాయట.

వేదకాలం తరవాత సోమరసం అంతరించింది. దానిబదులు సురాపానం వాడుకలోకి వచ్చింది. ఇప్పుడు తిరిగి సోమరసం తయారుచేసే విధానాన్ని ఒకరు కనుగొన్నారంటే విశేషమే మరి. ఆ విధాన మేదో తిరిగి వాడుకలోకి తెస్తే ఇప్పుడు చట్టబద్ధంగా వున్న వీరా బదులు సోమరసాన్ని ప్రవేశపెట్టవచ్చునేమో. పుణ్యం, పురుషార్థం కూడా కలిసివస్తాయి. వేదకాలపు పానీయం కనుక ముర్రార్జీ దేశాయిగారు కూడా తప్పనట్టలేరు.

జనాభా సమస్య: అంతర్జాతీయ దృక్పథం

శ్రీ

గోవింద నారాయణ్
(కేంద్ర ప్రభుత్వ కుటుంబనియంత్రణశాఖ కార్యదర్శి)

మానవుడు గగనవిహారం చేస్తున్న ఈ రోజుల్లో సమస్యలు వేటినైనా ఆయాదేశాల దృష్ట్యానే కాక అంతర్జాతీయ దృక్పథం నుంచి కూడా పరిశీలించవలసి ఉంటుందని చెబుతారు. అది ఎంతైనా నిజం. జనాభా పెరుగుదల విషయంలో మరీను. ఈ సమస్యకుగల ప్రాధాన్యాన్ని గుర్తించే ప్రపంచ ఆరోగ్య సంస్థ, కుటుంబ నియంత్రణకు సంబంధించి పూర్వావరాలను తెలుసుకుని తగు సలహాలను పొందడానికి అనువైనసమాచారాన్ని వివిధ దేశాల ప్రభుత్వాలకు సమకూర్చాలని తీర్మానించింది. జనాభా పెరుగుదల సమస్య అన్నది కేవలం ఆయా దేశాలకు మాత్రమే పరిమితమై లేదు ఈ నాడు.

జాతీయ దృక్పథం

జాతీయ దృక్పథం నుంచి పరిశీలించినట్టయితే జనాభా అనాటి కాలంకు పెరిగిపోతూండడం మన దేశానికి చాలా గడ్డు సమస్యగా తయారయింది. జననాల రేటును సాధ్యమైనంత త్వరలో సగానికి తగించే కుటుంబ నియంత్రణ సంపత్తి అందుబాటులో వున్నప్పటికి అవి సమర్థవంతంగా పనిచేయడం లేదు. కుటుంబ నియంత్రణకు సంబంధించి ప్రజలకు తగు సలహాలు ఇవ్వడానికి ఇతర రకాల సహాయాన్ని అందజేయడానికి అవసరమైన యంత్రాంగాన్ని రూపొందించుకున్నాము. ఈ సందర్భంలో కావలసిన వైద్యులను, వైద్య సిబ్బందిని సమకూర్చే ఇతర సిబ్బందిని శిక్షణ చేసుకోవడానికు మరింత ముమ్మరంగా కృషి జరుపుతున్నాము. కుటుంబం చిన్నదిగా ఉండడమే శ్రేయస్కరమన్న సూత్రాన్ని ప్రజలకు నిత్యచెప్పి అందుకు వారు పూనుకొనేట్టు చేయడానికి భారీ ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టడం కూడా జరిగింది.

ఈ సమస్య యావత్తు చాలా బ్రహ్మాండమయినది. సున్నితమయినది కూడాను. వ్యక్తుల పైనరిలో మన సర్వంలో ఒకటికి మరొకటికి మధ్య సమన్వయ సంబంధ బాంధవ్యాలతోనే తగిన మార్పు తెవడం అవసరమయ్యే సమస్య ఇది. ఈ కార్యక్రమానికి సంబంధించిన కార్యకర్తలు ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని, పల్చగా, ఎదుటవారి మనస్సును నొప్పించకుండా చిల్లర సంతత త్వరలో వని పానుకూల పడేట్టు చూడవలసి ఉంటుంది.

కార్యక్రమ ప్రభావం

జనాభా పెరుగుదల తీవ్రతమ్మలమీద అన్నదే కుటుంబ నియంత్రణ కార్యక్రమ ప్రభావం వ్యక్తమవుతున్నట్టు పరిశీలనల్లో తేలింది. జననాల రేటు తగ్గుముఖంపట్టే సూచనలు కన్పిస్తున్నాయి.

దేశంలో జనాభా సమస్యపట్ల ప్రజలు అంతకంతకు హెచ్చుగా త్రద్దాసక్తులు కనబరుస్తూ, సమస్యా పరిష్కారానికి వేర్వేరు సూచనలు కూడా చేస్తూండడాన్నిబట్టి కూడా కుటుంబ నియంత్రణ కార్యక్రమ ప్రభావం సమాజంపై ప్రసరిస్తున్నదని చెప్పవచ్చు.

ఈ వ్యక్తవారాన్ని ప్రజల ఇష్టాయిష్టాలకు వదిలి వేయాలని కొందరు, నిష్కర్షగా గట్టి చర్యలు తీసుకోవాలని మరికొందరు వాదిస్తుండగా మధ్యే మార్గాన్ని అనుసరించాలని ఇంకా కొందరు అభిప్రాయ పడుతున్నారు.

అంతర్జాతీయ దృక్పథం నుంచి పరిశీలించినట్టయితే, మిగతా ప్రాచ్యదేశాలలో మోస్తరే మన దేశంలో జనాభా అనాటికానాడు పెరిగిపోతుండడం చేత, శ్రేయోభివృద్ధి కృషి జరుగుతున్నది. ఇక పశ్చిమ రాజ్యాలకు సంబంధించినంతవరకు ఈ సమస్య ఆ మేరకు తీవ్రమైనదే కాదు. అక్కడి ప్రజలు ఇతర దేశాలలో వున్నప్పటికి తమ జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలని అభిలషించడం అందుకు కారణంగా చెప్పుకోవచ్చు. అందువేత జనాభా, వారికి అందుబాటులోగల సాధన సంపత్తి అన్నవాటిని కేవలం ఆ యా దేశాల దృష్ట్యానేకాక యావత్ప్రపంచం దృష్ట్యా పరిశీలించవలసి ఉంటుందన్నమాట. పశ్చిమ దేశాలలో ఒకదానిపై ఒకటి ఆధారపడుతూ వుండడం, ఏదైనా రెండు దేశాలు కలసి ఒప్పందాలు కుదుర్చుకుని ప్రణాళికలను చెరిపి అమలు జరుపుతూ వుండడంబట్టి ఈ విషయాన్ని గ్రహించవచ్చు.

వర్ధమాన దేశాలు

విదేశాల అధిపత్యం నుంచి విముక్తిపొందిన దేశాలు కొన్ని అభివృద్ధిని సాధించడానికి సాధన సంపత్తి చాలా అవసరంగా ఉంటున్నది. కాగా, ఈదేశాలలో ఉత్పత్తి తగ్గిపోకుండాను, జీవన ప్రమాణాలకు భంగం కలక్కుండాను చూడవలసిన బాగా అభివృద్ధిచెందిన దేశాలు మిగులుగా ఉన్న రకరకాల సాధన సంపత్తిని వర్ధమాన దేశాలకు తరలించవలసి ఉంది. అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని సయితం సమకూర్చడం అవసరం.

అయితే, ఈ సాంకేతిక సహాయానికి ధన సహాయానికి కూడా పరిమితి అంటూ లేకపోలేదు. కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు ప్రధానంగా కొన్ని దేశాలు ఇతర దేశాలకు సహాయపడదమన్నది జనాభాను అపరిమితంగా పెంగకుండా నిరోధించే ఏర్పడగల ప్రమాదాన్ని ఇటు సహాయం చేసే దేశాలు, అటు సహాయాన్ని స్వీకరించే దేశాలు ఎంతవరకు గుర్తించాయి అన్నదానిని బట్టి అధారపడి ఉంటుంది.

సహాయానికి గల ప్రాధాన్యం

జనాభా పెరుగుదలకు అదుపులో ఉంచవలసిన అవస్యకతను గురించే యునైటెడ్ నేషన్స్ సర్వప్రతినిధి సభ ఈ వ్యవహారంలో సహాయాన్ని అపేక్షించిన సభ్య దేశాలకు, ఆ దేశాలలో వెనుకబడ్డ ప్రాంతాలకు, అవసరమైన సేవా సహాయాలను కల్పించవలసిందిని, పరిశోధనలు జరపడంలో తోడ్పడవలసిందిని తగు సమాచారాన్ని అందజేయవలసిందిని ప్రపంచ సంస్థ అలాగే ఆలూను వెర్నేరు ప్రత్యేక సందర్భంగా కోరుతూ 1966 డిసెంబరులో ఒక ప్రత్యేక తీర్మానం ఆమోదించింది. ఈ రకమైన సహాయ సహకారాలను కల్పించే సందర్భంలో ఒక్కొక్క దేశంలను ప్రాంతంలోను ఉన్న జనాభా సమస్య ప్రత్యేక లక్షణాలను, అందువల్ల ఏర్పడే అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని కోరింది.

వర్ధమాన దేశాలలో వ్యవసాయం, పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి, జనాభా పెరుగుదలను అదుపులో పెడడానికాను అంతర్జాతీయ సహాయం అందించడం ముదావహం. జనాభా సమస్యను పరిష్కరించడంలో అంతర్జాతీయంగా ఆనాడు కృషి జరుగుతున్నదంటే స్వచ్ఛంద సంస్థలు సహాయపడ్డ పాత్రే అందుకు చాలావరకు కారణమవవచ్చు. ఈ సంస్థలు మొదట పూనుకుని తొలిదశలో చాలావరకు జరిపిన తదుపరి చాలా దేశాల ప్రభుత్వాలు కార్యక్రమాలను చేపట్టాయి.

భారతదేశం, అంతర్జాతీయ సహాయ సహకారాలను అపేక్షించి స్వీకరించింది కనుక, మనం పని జరుపుతున్న తీరును ఇక్కడి ప్రజలేకాక ప్రపంచంలో ఇతరులు కూడా గమనిస్తూండడానికి అవకాశం ఏర్పడింది. మనం ఇతరులకు సంజాయిషీ చెప్పుకో వలసి వస్తున్నదని కాదు. సమస్యను పరిష్కరించుకోడానికి మనకుగలశక్తిసామర్థ్యాలేవాటిని, ఏ విధంగా సమస్యనుపరిష్కరించుకో జూస్తున్నామూ అన్నవి ముఖ్యం. మనం కార్యక్రమాన్ని పరంగా రూపొందించుకుని అమలుజరుపుకుంటున్నాము.

ప్రజలు స్వచ్ఛందంగా పూనుకుని ఎంతవరకు ఈ ఉద్యమానికి సహకరిస్తున్నారు అని ఇతరదేశాల వారెందరో గమనించి చూస్తున్నారు. ఈ వ్యవహారం అనుకున్న ప్రకారం పరిష్కార మవాలి అంటే ప్రజల మన సత్వంలోనే పై భరిలో నే. సమ్మకాలలోనే మార్పురావాలి. పరిమిత కుటుంబాలు అనుకోకపోతే దేశానికి, ఆ మాటకొస్తే యావత్ప్రపంచానికి శ్రేయస్కరమన్న సంగతి వారు గుర్తించి తదనుగుణంగా నడచుకోవాలి.

ప్రయోగశాలలో జీవాణువుల ఉత్పత్తి

ఈ భూమండలంలో జీవసృష్టి ప్రారంభమై సుమారు 170 సంవత్సరాలయినప్పటికి శాస్త్రవేత్తల అందిన, అయితే, జీవుల వంశపారంపర్య లక్షణాలు ఒక తరం నుంచి మరొక తరానికి ఏ విధంగా వస్తున్నాయో కొన్ని శాస్త్ర విశేషాలు గత 15 సంవత్సరాలుగా మాత్రమే మానవునికి అంతు చిక్కుతున్నాయి.

జీవాణుశాస్త్రంలో ఎంత అభివృద్ధి జరిగిందో ఒక విషయాన్ని బట్టి గ్రహించవచ్చు. గత ఏడు సంవత్సరాలలో జీవాణువు గురించో, దానికి సంబంధించిన విషయాల్ని గురించో జరిగిన పరిశోధనలకు వదికొండు నోబెల్ బహుమానాలు వచ్చాయి. వాటిలో కొన్నింటిని అమెరికన్ శాస్త్రవేత్తలు కిచ్చారు. వారు జీవాణు గర్భ రహస్యాలు తెలుసుకోడానికి పరిశోధనలు జరిపిన వారు.

ప్రతిమనిషి పుట్టుక ఒకే ఒక జీవకణంతో ప్రారంభమవుతుందని ఏనాటి నుంచో శాస్త్రవేత్తలకు తెలుసు. అది కంటికి కనపించీ కనపించనంతటి చిన్నది: గుండ్రంగా అంగుళంలో 300 వ వంతు (సెంటిమీటరులో 118 వ వంతు) ఉంటుంది. దీనిని పొట్టను ఎదిరెండు భాగాలు చేస్తే 20 భాగాలకు సమానం (గ్రాము‌ను 10 లక్షల భాగాలు చేస్తే ఒకభాగం కంటె కూడా తక్కువ).

ఈ జీవకణానికి తగు పోషణ, తగు వాతావరణం కలిగించినట్టయితే ఇది పెద్దదై దానంతట అది రెండు కణాలుగా విభాగమవుతుంది. ఆ రెండు తిరిగి పెద్దగా పెరిగి, ఒక్కొక్కటి మళ్ళీ రెండు భాగాలుగా విడిపోతుంది. ఇలాగ రెండునుంచి నాలుగు, నాలుగు నుంచి ఎనిమిది, ఎనిమిది నుంచి పదహారు చొప్పున వృద్ధిభాగం వృద్ధిలోగా పెరుగుతుంటాయి. పుట్టినప్పుడు ఒక పౌండు (3.1 కిలో గ్రాములు) బరువు వుండే పసిబిడ్డ శరీరంలో 50 లక్షల లక్షలు జీవకణాలుంటాయి.

మనిషి రూపు రేఖలు ఏ విధంగా వుండాలో, ఏ విధంగా పెరగాలో, ఏవిధంగా ప్రవర్తించాలో మొదలైన సమస్త సమాచారాలు కూడా అది జీవకణంలోనే ఉండి ఉండాలని మొదటి నుంచి శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అవి జీవకణం నుంచి ఈ సమాచారాలు తక్కిన జీవకణాలలోకి వస్తాయి.

1946లో రాకెఫెల్లర్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్ర వేత్తలు డియోక్సీరిబో న్యూక్లిక్ యాసిడ్ (డి. ఎన్. ఎ) అనే ఒక పదార్థాన్ని మొదటిసారి గుర్తించారు.

సమస్త పజీవ కణాల న్యూక్లియస్ (కేంద్రకం)లోను ఇది ఉంటుంది. దీని మనగడ అంతా ఈ పదార్థపు అదుపులో ఉంటుందని శరీరంలో కణాలు పెరగడం, సంఖ్య పెరగడం అంతా కూడా దీనిని బట్టి జరుగుతుంటుందని శాస్త్రజ్ఞులు భావిస్తారు.

మానవులకు, ఇంకా అన్ని ఇతర జంతువులకు ఈ పదార్థం డి. ఎన్. ఏ. లో వాటి రకాల న్యూక్లిక్ యాసిడ్ మాత్రమే రెండువరుసలో ఉంటుంది. వాటి అక్షరాల వదంలో అక్షరాలలాగ ఈ యాసిడ్లు ఉంటాయి.

దారానికి గ్రుచ్చిన పూసలలాగ ఇవి వుంటాయి. క్రమము, మొక్కలు, జంతువులు, మానవులు పెరగడానికి కావలసిన చేయవలసిన సముదాయాలలో ఇవి వుంటాయి.

డాక్టర్ కొరనన్‌బర్గ్ 1959 లోనే డి. ఎన్. ఏ. లోక్రమంగా సృష్టంచగలిగారు. అతి సూక్ష్మకారపు ఒక క్రిమి తాలూకు డి. ఎన్. ఏ. అది.

1967 లో డాక్టర్ కొరనన్‌బర్గ్ "జీవశాస్త్ర రీత్యా" ఎటిచేసే డిఎన్ఎ కృత్రిమంగా నిర్మించారు. ఏ విధంగా మామూలు డిఎన్ఎలాగానే ఉంటుంది. తేడా ఏమీలేదు. ఈ కృత్రిమ డిఎన్ఎని జీవకణాలలో ఎక్కించినప్పుడు అవి పెరుగ నారంభించాయి. కొత్తకణాలు పుట్టుకొచ్చాయి. సహజ డిఎన్ఏచేసిన పనులన్నీ ఇవి చేశాయి.

మరొక అమెరికన్ శాస్త్రవేత్త డాక్టర్ జేమ్స్‌డి. వాట్సన్ (హార్వర్డ్‌యూనివర్సిటీ), డాక్టర్ ఫ్రాన్సిస్ హెచ్‌క్రిక్, డాక్టర్ మారిస్ హెచ్. విల్కిన్స్ అనే ఇద్దరు బ్రిటన్ శాస్త్రవేత్తలతో కలసి 1962 లో మరొక ప్రముఖ పరిశోధనకు నోబెల్ బహుమానంపొందారు.

వీరి పరిశోధనవల్లనే డిఎన్ఏ అణువులు మారిక్యూల్స్ వరిగా మధ్యలో సగానికి చీరిపోతాయనీ, ఇవి కొత్తకణాలకు వారసత్వ సమాచారం అందించే సమానాలుగా పనిచేస్తాయనీ తేలింది. ఇది ఏ కణాల నుంచి సమాచారం స్వీకరిస్తాయో వాటిలాగానే పునరుత్పత్తి జరిగి అదే గుణగణాలను సంతరించుకోగలుగుతాయి.

[లేబరేటరీలో ఉపయోగించే మామూలు రసాయనాల నుంచి జీవాణువును తయారు చేశామని 1967 డిసెంబరులో అమెరికన్ శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఇది చాలా కాలంగా అమెరికన్ శాస్త్రజ్ఞులు సాధించదలచుకున్న లక్ష్యం. ఈ జీవాణువునే డి. ఎన్. ఏ. అంటారు. డాక్టర్ ఆర్థర్ కొరనన్‌బర్గ్ వాయకత్వాన జరిగిన పరిశోధనల ఫలితంగా కృత్రిమ జీవాణువు సృష్టి జరిగింది. ఆయన 1959 లో నోబెల్ బహుమాన గ్రహీత ప్రస్తుతం కాలిఫోర్నియాలో ఉన్న స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ రసాయన విభాగం ప్రధాన బాధ్యుడు.]

మానవ శరీరంలోని ప్రతి ఒక్క కణంలో వుండే డి. ఎన్. ఏ లో అయిదు వందల కోట్ల సమాచారపు తునకలు లేక "అక్షరాలు" ఉంటాయి.

ఇప్పుడు జీవహస్యాన్ని (జెనెటిక్ కోడ్) ఛేదించవయత్నిస్తున్నారు. ఈ ప్రతి ఒక్క తునక (అక్షరాన్ని) ను విడదీసి వీటి పేర్లేమిటి, ఇవి ఎలా పని చేస్తాయి అని తెలుసుకోవ యత్నిస్తున్నారు.

పరిశోధన లక్ష్యం

ఈ లక్ష్యం ఏమిటో 1946 నోబెల్ బహుమాన గ్రహీత డాక్టర్ హెర్మన్ ఎం. జాన్ (కాలిఫోర్నియా యూనివర్సిటీ) ఒక వారి ఇలా వివరించారు.

ఉదాహరణకు కంటి రంగు శరీరంలో ఒక నిర్దిష్ట భాగంలో వుంటే డి. ఎన్. ఏ ని బట్టి వుంటుంది. రసాయనిక శాస్త్రం ద్వారా దీనిని మార్చే పద్ధతిని మనం రూపొందిస్తాము. ఆ విధంగా కంటిరంగును మార్చివేయగల అవకాశం ఉన్నది. ఈ విధంగా అన్నిటి విషయంలో చేయగలగవచ్చు.

లేబరేటరీలో శాస్త్ర వేత్తలు సూక్ష్మక్రిములవారసత్వం విషయంలో సం. కృతిని శాసువుల సృష్టి విషయంలో మరికొన్ని మౌలికమైన మార్పులు చేయగలిగారు.

జెనెటిక్ సర్జరీ (జీవశాస్త్ర చికిత్స) అంటున్న ఈ మార్పులు ఇప్పటివరకు ఎదో గ్రుడ్డి వేటుగా మాత్రమే జరుగుతున్నాయి. అయితే, జీవ భావ రసాయనం వారసత్వ రసాయనాలలో రాగల మార్పులను శాస్త్రజ్ఞులు కచ్చితంగా ఊహించగలగవచ్చు.

ఇలా కోరినవిధంగా మార్పులను చేయగల సత్తా ఏర్పడినప్పుడు వ్యాధుల చికిత్స విషయంలోను, జన్మలకు పచ్చ అవిటితనం వంటి వాటిని పోగొట్టడంలోను పూర్తిగా కొత్త ఎద్దతులు రూపొందివచ్చు. ఇప్పుడు పొదలవల్ల సాధ్యంకానిని చాల అప్పుడు సాధ్యం కావచ్చు.

శాస్త్రవేత్తలు జీవి పరిణామక్రమాన్ని కూడా మార్చగలుగవచ్చు

ఇది జరిగితే ఉడతగల పరిణామాలు అపారంగా ఉంటాయి. "ప్రపంచంలో పెద్ద మార్పు తీసుకురాగల రసాయనశాస్త్రం" అని శాస్త్రవేత్తలు అటువంటి అవకాశాలను పరిశీలిస్తున్నారు.

ఇప్పుడు జరుగుతున్న జీవశాస్త్ర ఎరిశోధనలు జరిగి మధ్యలో పడగానికి వీలి పోతాయనీ, ఇవి కొత్తకణాలకు వారసత్వ సమాచారం అందించే సమానాలుగా పనిచేస్తాయనీ తేలింది. ఇది ఏ కణాల నుంచి సమాచారం స్వీకరిస్తాయో వాటిలాగానే పునరుత్పత్తి జరిగి అదే గుణగణాలను సంతరించుకోగలుగుతాయి.

ఇప్పుడు జీవహస్యాన్ని (జెనెటిక్ కోడ్) ఛేదించవయత్నిస్తున్నారు. ఈ ప్రతి ఒక్క తునక (అక్షరాన్ని) ను విడదీసి వీటి పేర్లేమిటి, ఇవి ఎలా పని చేస్తాయి అని తెలుసుకోవ యత్నిస్తున్నారు.

ఇప్పుడు జరుగుతున్న జీవశాస్త్ర ఎరిశోధనలు జరిగి మధ్యలో పడగానికి వీలి పోతాయనీ, ఇవి కొత్తకణాలకు వారసత్వ సమాచారం అందించే సమానాలుగా పనిచేస్తాయనీ తేలింది. ఇది ఏ కణాల నుంచి సమాచారం స్వీకరిస్తాయో వాటిలాగానే పునరుత్పత్తి జరిగి అదే గుణగణాలను సంతరించుకోగలుగుతాయి.

మానవ శరీరంలోని ప్రతి ఒక్క కణంలో వుండే డి. ఎన్. ఏ లో అయిదు వందల కోట్ల సమాచారపు తునకలు లేక "అక్షరాలు" ఉంటాయి.

ఇప్పుడు జీవహస్యాన్ని (జెనెటిక్ కోడ్) ఛేదించవయత్నిస్తున్నారు. ఈ ప్రతి ఒక్క తునక (అక్షరాన్ని) ను విడదీసి వీటి పేర్లేమిటి, ఇవి ఎలా పని చేస్తాయి అని తెలుసుకోవ యత్నిస్తున్నారు.

ధనలు అతి ముఖ్యమైనవని, వాటిని సద్వినియోగం చేసుకోవలసేమి, దుర్వినియోగం చేయకుండా కంట్రోలు చేయడానికేమి ఇప్పటి నుంచి ప్లానులు వేసుకోవడం మానవ కోటికి అత్యవసరమని డాక్టర్ ఫ్రాన్సిస్ మొదలైన శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

వాల్టర్ ఫ్రాలీష్
(అమెరికన్ వైద్య రచయిత)

అస్సాం పునర్వ్యవస్థీకరణపై మంత్రివర్గం నిర్ణయాలు

పార్లమెంట్‌కు తెలియకుండా ముందుగా పత్రికలలో వచ్చినందుకు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మే 6—

అస్సాం పునర్వ్యవస్థీకరణపై క్యాబినెట్ అంతరంగిక వ్యవహారాల కమిటీ నిర్ణయాన్ని పార్లమెంట్ సభ్యులకు తెలియచేయకుండా హోంమంత్రిత్వశాఖ అధికారులు బుద్ధిపూర్వకంగా పత్రికల వారికి వెల్లడి చేశారని రాజ్యసభలో నేడు కొంతమంది ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు.

మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలను వివరిస్తు నేడు న్యూఢిల్లీలో వచ్చిన వార్తను శ్రీ భూపేశ్ గుప్తా సభవారి దృష్టికి తీసుకొనివస్తూ, ఈ వార్తను హోం మంత్రిత్వశాఖకు చెందిన కొంత మంది ఉద్యోగులు లేదా ఆ కమిటీలలో సభ్యుడైన మంత్రి ఆ వ్యక్తికా పత్రికలకి వివరించి వుంటారని అన్నారు.

అస్సాం పునర్వ్యవస్థీకరణ విషయంలో ప్రభుత్వ నిర్ణయం పార్లమెంటుకి సంబంధించినట్టిదని దాన్ని ముందుగా పార్లమెంటులో ప్రకటించవలసివున్నదని శ్రీ భూపేశ్ గుప్తా ఉద్ఘాటించారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్
డిప్లమోల గుర్తింపుకు ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 6.—బెంగుళూరులో నాటికల్ ఇంజనీరింగ్ ఇంటర్నల్ కంబస్టన్ ఇంజనీరింగ్, ఆటో మొబైల్ ఇంజనీరింగ్, మ

రైతులకు హెచ్చుగా ఋణ సదుపాయం

రాష్ట్రాలలో ప్రత్యేక పరపతి సంస్థ ఏర్పాటుకు లోకసభలో బిల్లు

న్యూఢిల్లీ, మే 6—

రాష్ట్రాలలోను, కేంద్రపాలిత ప్రాంతాలలోను వ్యవసాయ పరపతి సంస్థ ఏర్పాటుకు సంబంధించిన బిల్లును నేడు కేంద్ర ఆర్థిక శాఖ నైట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ లోకసభలో ప్రతిపాదించారు.

అయితే సంవత్సరంలోపు తిరిగి చెల్లించే స్వల్పకాలిక మధ్యకాలిక ఋణాలను ఈ సంస్థ రైతులకు ఇస్తుంది.

ప్రతి రాష్ట్రం సంస్థకు కోటి రూపాయల నుంచి అయిదు కోట్ల వరకు పెట్టుబడి వుంటుంది.

తొండూరులో సిమెంట్ ఫ్యాక్టరీ

కేంద్రప్రభుత్వంచే ప్రాజెక్టు సవివేదిక పరిశీలన

న్యూఢిల్లీ, మే 6— ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా తొండూరు వద్ద సాలుసరి సుమారు లక్షం టన్నుల సామర్థ్యం గల సిమెంటు ఫ్యాక్టరీని నెలకొల్పడానికి సిద్ధం చేసిన వివేదికను త్వరలో పంపగా కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు నేడు రాజ్యసభలో శ్రీ పై. అదినారాయణరెడ్డి ప్రశ్నకు సమాధానంగా వారి శ్రమికాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. రంగారెడ్డి తెలియజేశారు.

ఎర్రగుంట్ల వద్ద సిమెంట్ ఫ్యాక్టరీని స్థాపించే విషయాన్ని ఇండియా కార్పొరేషన్ మరి ఎట్టి ప్రతులు వివేదిక అందలేదని అయిన చెప్పాడు.

సిమెంటు ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం కావడానికి అమోదం పొందిన తేది నుంచి కనీసం మూడేళ్ళు పడుతుందని కూడా అయిన తెలిపాడు.

తూర్పు జర్మని

సాధించిన అభివృద్ధి అనుసరణీయమని కేంద్రమంత్రి

డాక్టర్ రావు వ్యాఖ్య

న్యూఢిల్లీ, మే 6— స్వశక్తిపై ఆధారపడి జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ సమగ్ర దేవరంగ తనకెట్టి సంశయం లేదని కేంద్ర రవాణా మంత్రి డాక్టర్ పి. కె. అర్. పి. రావు అన్నారు.

జర్మని సాధిస్తున్న అభివృద్ధి చిరకాలం జతపత్రాలలో తూర్పు జర్మని గుణాన్ని మన దేశం పెంచుకోవాలని డాక్టర్ రావు ఇండో జర్మన్ సభలో పేర్కొన్నారు.

జర్మని సాధిస్తున్న విద్య సాంకేతిక, ఆర్థిక పురోగతి ఇండియాకు తెలియడం లేదని అయిన అన్నారు.

తూర్పు జర్మనీని గురించే విషయంలో తానేమి చెప్పలేనని డాక్టర్ రావు వ్యాఖ్యానించారు.

నాగార్జునసాగర్ నిర్మాణం

1969 నాటికి పూర్తికాగలదట

న్యూఢిల్లీ, మే 6— 1969 నాటికి నాగార్జునసాగర్ ఆనకట్టనిర్మాణం పూర్తికాగలదు. ఈ విషయం నేడు లోకసభలో కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ సహాయమంత్రి శ్రీ ఎస్ కె. పాటిల్ ప్రకటించారు.

పన్నుల ఎగవేత

లోకసభలో ఉపప్రధాని వివరణ

న్యూఢిల్లీ, మే 6 — పన్నుల ఎగవేత వ్యవహారం గురించి, ముఖ్యంగా సినిమా తారలకు సంబంధించి కేసుల దర్యాప్తుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు నేడు వెల్లడయింది.

ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోకసభలో ఈ విషయం తెలిపారు.

భద్రాచలం అటవీ శిక్షణ శిబిరం

విద్యార్థులకు జబ్బులు లేవు నేత

భద్రాచలం, మే 6— ఆదివారం తమ గుడులకు హాజరు కాలేదని అటవీ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న 120 మంది వారికి రెండ్రోజుల పనులు ఇవ్వడానికి నిరాకరించారని ఆరోపిస్తూ అల్పాంతరం తలపెట్టారని, అందువల్ల అందులో ఇతరులు లేకుండా వున్నారని తెలుస్తున్నది.

విద్యార్థులకు వారసు పనులను కూడా విజయవాడ చేస్తారని అయిన బదులిస్తున్నారని తెలుస్తున్నది. అయిన దాదాపు ఇస్తున్నారని అధ్యక్షులు తరతరాలుగా లభించేశారు.

అటవీశాఖ అంతరాలు సెలవుగా ప్రకటించినట్లు తెలుస్తున్నది.

అయితే ఈ పనులలో అదివారం మధ్యాహ్నం వరకూ తిరగకుండా హాజరుకావలసిన అధికారులు అడుగుతున్నారు.

మదరాసు గవర్నర్ మంత్రి ఉజ్జలి సింగ్ మదరాసు నుంచి నేరుగా ఆక్కడికి ఈ విషయం కోయబడుతూ వున్నారు.

పశ్చిమ బెంగాల్ బడ్జెట్టుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 6 — పశ్చిమబెంగాల్ బడ్జెట్‌ను లోకసభ నేడు ఆమోదించింది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు, రాష్ట్రంలో సుస్థిర కాపాడడానికి అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ విజ్ఞప్తి చేసిన పిదప బడ్జెట్టును లోకసభ ఆమోదించడం జరిగింది.

పశ్చిమ బెంగాల్‌లో కొందరికుల పక్షపాతపూరితమైన గైకొనవలసిన చర్యలను సూచించడానికి నియమించబడినట్టి కమిషన్, కార్మికుల నివేదికను ప్రభుత్వానికి సమర్పించబడినదని, దానిపై కొన్ని నిర్ణయాలను త్వరలో గైకొనడం జరగగలదని శ్రీ పంత్ తెలియజేశారు.

దుర్గాపూర్ వద్ద మిశ్రమ లోహ పరిశ్రమ

న్యూఢిల్లీ, మే 6 — దుర్గాపూర్ వద్ద మిశ్రమ లోహ పరిశ్రమ అభివృద్ధికి సూత్రప్రాయంగా అమోదం తెలిపినట్టు నేడు కేంద్ర గనులు, ఉక్కుశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ.సి. సేన్ నేడు రాజ్యసభలో తెలిపారు.

పాలిత 300 000 టన్నులు ఈ కర్మాగారంలో ఉత్పత్తి కాగలదు.

కాగితాల ధరలపై కంట్రోల్ రద్దు

న్యూఢిల్లీ, మే 6 — అన్నిరకాల కాగితాలపై కంట్రోలును రద్దుచేయడం జరిగింది. దాని పర్యవసానంగా కొన్ని రకాల కాగితాల ధరలు పెరగవచ్చు.

కచ్ సత్యాగ్రహం

భుజ్, మే 6— 180 మంది సత్యాగ్రహులను నేడిక్కడ పోలీసులు అరెస్టు చేశారు.

తిమ్మారెడ్డి వ్యవహారం

(1 వ పేజీ తరువాయి)

గాని, అతని అనుచరులు దర్యాప్తు గురించి గాని, లేదా సాక్షుల అతనికి వున్న ప్రాతిభూల్యాన్ని గాని ఈ ప్రకటనలో నేను వివరించదలచలేదు" అని శ్రీ తిమ్మారెడ్డి పేర్కొన్నారు.

పత్రికా పలేకరులతో జరిపిన దర్యాప్తు నివేదిక

పత్రికా గోష్ఠిలో హాజరైన అయిదుగురు విలేకరులతో జరిపిన దర్యాప్తు వివేదిక ప్రకారం, హరిజనులు దొంగలని, వారిని తన్నాలని శ్రీ తిమ్మారెడ్డి అనలేదని తెలుస్తున్నది.

అయితే దొంగతనాలకు సంబంధించిన సంఘటనలకు "కుల" తత్వాన్ని జోడించిన పత్రికలవారిని తన్నాలని మంత్రి అన్నట్టు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన శ్రీ జి. కృష్ణప్పన్ తక్కినవిలేకరులు నిర్ధారించారు.

హరిజనులకు వ్యతిరేకంగా శ్రీ తిమ్మారెడ్డి చేసినట్టు "పీటీయట్"లో ప్రచురితమైన వార్త నిజమైనదేనని యు. ఎన్. ఐ. విలేకరి, "ఆంధ్రజ్యోతి" ప్రతినిధి ధ్రువీకరించారు. పి. టి. ఐ. హిందూ, ప్రెస్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రపత్రికల విలేకరులు మాత్రము హరిజనులకు వ్యతిరేకంగా మంత్రి ఎటి వ్యాఖ్య చేయలేదని వివరించారు.

అయితే హరిజనులకు సంబంధించిన సంఘటనల వార్తలను సేకరించి, పత్రికలకు పంపుతున్నవారిని తన్నాలని మంత్రి చేసిన వ్యాఖ్య కొంత అసమానకరంగా వున్నదన్న అభిప్రాయాన్ని "హిందూ" విలేకరి వ్యక్తం చేశారు.

తాను చేసిన ప్రకటనను "పత్రికా వార్తాన్ని కలిగించిన పత్రికలవారిని తన్నాలని" శ్రీ తిమ్మారెడ్డి అభిప్రాయం గావచ్చునని హిందూ విలేకరి పేర్కొన్నారు.

ఒక ప్రశ్నకు పీటీయట్ విలేకరి శ్రీ పి. రాం సమాధానమిస్తూ, తాను పంపిన వివరణలో తన ప్రకటన అదగాహన చేసుకున్నానని అన్నారు. "పీటీయట్" వంటి పత్రికకు అనుగుణమైన విధంగా నా నివేదిక నేను పేర్కొన్నాను.

"నా అధ్యయనంలో కూడా నేను పాలుపంచుకున్నాను" అని శ్రీ పి. రాం అన్నారు.

మరొక విలేకరి శ్రీ కె. పార్థసారథి తాను ఇచ్చిన సమాధానంలో హరిజనులను పరుషంగా సంఘటనలను ఎత్తిచూపాలన్నదే ఇస్తున్నదని, "వారి తన్నాలని" అనడం తప్పుడు భావనను కలిగిస్తున్నదని ఎత్తిచూపారని శ్రీ తిమ్మారెడ్డి సంతరించినట్టు తెలియజేశారు.

"గ్రామాలలో సాధారణంగా దొంగతనం చేసినవారినట్టుకున్నప్పుడు కొట్టడం జరుగుతుందని, దొంగలలో కొందరు హరిజనులు అవుతున్నారని అందువల్ల వారిని కూడా కొట్టడం జరుగుతుందని" శ్రీ తిమ్మారెడ్డి అన్నారని శ్రీ పార్థసారథి తెలియజేశారు. దొంగతనం చేసిన వారిని "ముందు పెట్టి తన్నాలా?" అని శ్రీ తిమ్మారెడ్డి అన్నారని శ్రీ పార్థసారథి వివరించారు.

తులనికి ఎక్కువగా ప్రాధాన్యమిచ్చి వివరిస్తున్న పత్రికా విలేకరులను తన్నాలని శ్రీ తిమ్మారెడ్డి అనగా, హరిజనులపై అత్యాచారాలు జరగడానికి దోహదం చేస్తున్నందుకు మీ ప్రభుత్వాన్ని ఎత్తిచూపారు. మీ ఉద్దేశాలను త్యజించాలి" అని శ్రీ రామారావు గట్టిగా అన్నారు.

దొంగతనాల విషయమై ప్రస్తావించి "దొంగలను కొట్టరాదా? వారిని ముద్దుకొనాలని మీ అభిప్రాయమా?" అని మంత్రి వ్యాఖ్యానించారని శ్రీ రామారావు తన సమాధానంలో తెలియజేశారు.

"కులాలకి" అధిక ప్రాధాన్యమిచ్చి అట్టి సంఘటనలను వివరిస్తున్నారు అన్నారు. పత్రికలవారిని తన్నాలని శ్రీ తిమ్మారెడ్డి అన్నందున శ్రీ తిమ్మారెడ్డి వ్యాఖ్యను తమ అభ్యంతరం తెలిపి "కులాల ప్రస్తావనను పైరలిసి సమాచారాలలో ప్రస్తావించేద పోలీసులు మాత్రమేనని, అందువల్ల వారిని తన్నాలని, పోలీసులను కంట్రోల్ చేయకపోతే మీ ప్రభుత్వాన్ని కూడా ఎడ్రోయాలి" అని అన్నట్టు శ్రీ రామారావు వివరించారు.

హరిజనులకు వ్యతిరేకంగా మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ఎటి వ్యాఖ్య చేసినట్టు అభిప్రాయం తనకు ఆ సందర్భములలో వ్యక్తం కాలేదని శ్రీ వామనరావు తెలియజేశారు.

మరొక ప్రశ్నకు శ్రీ వామనరావు సమాధానమిస్తూ "ఎనిమిది 23 వ తేదిన శ్రీ సీతారామ్ తనకు టెలిఫోన్ చేసి "పీటీయట్"కు పంపిన వార్తను చదివి వినిపించారని, అయితే "హరిజనులు దొంగలు, వారిని తన్నాలి" అని మంత్రి వ్యాఖ్య చేయలేదని తాను శ్రీ సీతారామ్‌కు చెప్పానని తెలియజేశారు.

"ప్రెస్ ఆఫ్ ఇండియా" విలేకరి శ్రీ మాలిక్ కర్వే తన అభిప్రాయాన్ని తెలుపుతూ, "పీటీయట్"లో వార్త తప్పుగా ఎదురితమైనదని. మంత్రి ఉద్దేశం చెప్పినదానికి, ఆ వార్తకు చాలా వ్యత్యాసమున్నదని అన్నారు. ఏవికి దాధ్యత ఇంటర్వ్యూకు హాజరుకావి విలేకరి పొంపాటుగా వార్తను పంపడమేనన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు.

పత్రికా విలేకరి ప్రకటన

ఎత్తికా గోష్ఠికి తాను హాజరుకాని పక్షయం వాస్తవమేనని "పీటీయట్" విలేకరి తన ప్రకటనలో అంగీకరించారు. అందువల్ల యు. ఎన్. ఐ విలేకరి నుంచి ఆ వార్తను సేకరించినట్టు తెలిపాడు. తదనంతర ఆ వార్తలోని విడి విడి భాగాలను "ఆంధ్రజ్యోతి" ప్రతినిధి అడిగి తెలుసుకొనగా వార్త నిజమేనని "ఆంధ్రజ్యోతి" ప్రతినిధి ధ్రువపరచారని, "హిందూ" విలేకరి కూడా మొత్తం మీద ఈ వార్త నిజమేనని చెప్పారని "పీటీయట్" విలేకరి వివరించారు.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిని ఈ వార్తలోని విభ

వియత్నామ్ పరిస్థితి:

గెరిల్లాల కొత్త దాడులకు అమెరికా తీవ్ర నిరసన

శాంతిచర్చలలో పైచేయి సాధించే దృష్టితో హానోయ్ ఎత్తుగడవేసినట్టు బాల్ విమర్శ

అమెరికా ప్రతిపాదన లక్ష్యాన్ని గౌరవగాహన చేసికొనడం శుభదాయకం కాజాలదని హెచ్చరిక

వాషింగ్టన్, మే 6—

ఐక్యరాజ్య సమితిలో అమెరికా ప్రధాన ప్రతినిధిగా నియమితులైన శ్రీ జార్జి డబ్ల్యు. బాల్ దక్షిణ వియత్నాంలో గెరిల్లా దళాలు కొత్తగా పెద్దపెట్టున సాగించిన దాడులను నిన్న నిరసించారు.

ఆరమ్భిక సైనిక దాడులు జరిపి, శాంతియుతమైన విజయాలను సాధించడం ద్వారా త్వరలో జరగనున్న శాంతి చర్చలలో తమ వాదాన్ని శక్తివంతం చేసుకోవాలనేవి ఉత్తర వియత్నాం భావించడం గౌరవప్రదమైన పరిష్కారాన్ని కనుక్కోవాలన్న అమెరికా కృతనిశ్చయాన్ని పూర్తిగా దురవగాహన చేసికోవడమే కాగలదని అయన హెచ్చరించారు.

ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నలకు శ్రీ బాల్ సమాధానమిస్తూ, తాను ప్రెసిడెంట్ జాన్సన్‌తో నిన్న జరిపిన సంప్రతింపులు జరిపినట్టు వెల్లడించారు.

మార్చి 31 వ తేదీన బాంబుదాడులను పరిమితం చేయడం ద్వారా ప్రెసిడెంట్ జాన్సన్ అత్యంత ప్రధానమైనదన్న గైకొన్నారని, దానివల్ల ఆశించిన ఫలితాలు సిద్ధించినప్పుడే అది అదరణ సాధ్యం కాగలదని శ్రీ బాల్ పత్రికలకు తెలిపారు.

కడచిన 24 గంటలలో ఎలా జరిగిన సంఘటనలు విచారజనకమైనవని అయన గర్హించారు.

అమెరికా సేనలకు ప్రత్యేక సత్కారాలు

హాంకాంగ్, మే 6—వీయత్నాం స్థావరం నూర్పు ప్రాంతంతో వియత్నాంగ్ దళాలు నిన్న ఉదయం మెరుపుదాడి జరపగా ఒక అమెరికన్ పదాతిదళం పూర్తిగా నాశనమైనట్టు వియత్నాం విమోచన ఉద్యమ వార్తా సంస్థ ప్రకటించింది.

పెక్కు సైనిక వాహనాలను, ఆయుధ సామగ్రినివి ధ్వంసం చేసినట్టు కూడా అది తెలియజేసింది.

అమెరికా రక్షణదళం తెల్లవారిన తర్వాత 662 నెంబరుగల కొండ ప్రాంతానికి వెళుతుండగా, వియత్నాంగ్ దళాలు అగ్నివర్షం కురిపించినవని, అమెరికా సైనికదళం ప్రత్యేక సన్నాహాలతో నైన తర్వాత తల్లోలితమైన యుద్ధరంగం మంచి ఉపసంహరించుకున్నదని విమోచన ఉద్యమ వారా పేర్కొన్నది.

ఉత్తర వియత్నాం దక్షిణ ప్రాంతంలోని హోటన్ రాష్ట్రంలో నిన్న అమెరికన్ ఎ-4 జెట్ విమానాన్ని కూల్చివేసినట్టు కూడా అది తెలియజేసింది.

గెరిల్లాల దాడిలో మృతులైన జర్మనీయులు

సైగాన్, మే 6— సైగాన్ శివారులో గెరిల్లాలు జరిపిన ఒకదాడి గురించి తెలుసు జరిగినది.

అమెరికాలో గెరిలా పోరాటానికి సన్నాహాలు

ప్రతినిధుల సభ ఉపసంఘం వెల్లడి

వాషింగ్టన్, మే 6— అమెరికాలో గెరిలా యుద్ధానికి కమ్యూనిస్టులు, నిలకడగల వారు ఎత్తులు రూపొందిస్తున్నట్టు ప్రతినిధుల సభ ఉపసంఘం నిన్న ఆరోపించింది.

ప్రతి ఫుల్ పథకం చెందిన అమెరికనేతరుల కార్యకలాపాల విశేష సంప్రదాయాలు సమర్పించిన నివేదికల పై విషయాలు పొందుపరిచారు.

ఎవరు వారుల ఉద్యమం పేర్లు థెర్మన్ మాక్స్ టెలిసాన్ పర్టీ అనే వ్యక్తి ఆ సంస్థ వారు ప్రచురించిన ఒక పుస్తకంలో ఈ విప్లవం ఒక్క రాత్రిలో జరగదని, ఈ సందర్భంలో ఎవరినీ మినహాయించబోమని స్పష్టంచేసినట్టు ప్రతినిధుల సభ ఉపసంఘం పేర్కొన్నది.

ఈ గెరిల్లా యుద్ధంలో ముందుగా విద్యుత్ శక్తి సంబంధాలు సంతరాయం కలిగించి, ఆ తర్వాత రవాణా మార్గాలను విచ్ఛిన్నం చేయాలని సంకల్పించినట్టు కూడా వారు పేర్కొన్నారని ఈ ఉపసంఘం తన నివేదికలో తెలియజేసింది.

సంతరాలోని ఈ గెరిల్లాలు పద్ధ మాలకోస్ కాలిఫోర్నియా, యూనిడ్ బాంబులు, ఫ్రెంచ్ మాంటువాలు మొదలైన ఆయుధాలు కలవన.

నాజీ, జాతి విద్వేష పార్టీల నిషేధం

ప్రపంచ రాజ్యాలకు సమితి సంఘం విజ్ఞప్తి

జెహరాన్, మే 6— నాజీ, జాతి విద్వేష సంస్థలను ప్రపంచ వ్యాప్తంగా నిషేధించాలని పౌరస్వత్వాలపై సమితిమహాసభ నిన్న అర్థించింది.

జాతి విద్వేషపై ఈ ఉపసంఘం ఆమోదించిన తీర్మానంలో "నాజీలు, కొత్త నాజీలు, జాతి విద్వేషకాంక్షికి, ప్రజల భద్రతకు ప్రమాదకరమని ఉద్ఘాటించారు. ఈ తీర్మానాన్ని 60-0 ఓట్ల తేడాతో ఆమోదించినట్టు తెలియజేస్తుంది.

అయిదు దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

ఈ తీర్మానాన్ని చెకోస్లావాకియా, పోలెండ్, యుగోస్లావియాలు ప్రతిపాదించినవి. ఈ తీర్మానాన్ని సమితి జనరల్ అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్తారు.

నాజీ, జాతివిద్వేష సంస్థలను నిషేధించాలని, వాటిలో పాల్గొనడం నేరంగా పరిగణించాలని ఆ తీర్మానంలో కోరారు.

బ్రిటన్‌కు విజ్ఞప్తి

రొడీషియాలో మైనారిటి ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి బలప్రయోగంతో సహా అవసరమైన చర్యలన్నింటిని గైకొనాలని బ్రిటన్‌కు ఈ సంఘం విజ్ఞప్తి చేసింది.

ఈ తీర్మానాన్ని బ్రిటన్‌తో సహా 13 సభ్య దేశాలు వ్యతిరేకించినప్పటికీ ఈ తీర్మానానికి అనుకూలంగా 41 దేశాలు ఓటు చేసినవి.

బ్రిటన్ సహా ఈ క్రింది దేశాలు వ్యతిరేకించినవి.

ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఫిన్లండ్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, నార్వే, స్వీడన్, అమెరికా, పశ్చిమ జర్మనీ.

వివాహ మహోత్సవం

పిఠాపురం మే 6— చిత్రాడ గ్రామ మునసబు శ్రీ పద్మాల రామమూర్తి సూర్యభగవానులు కిమాత్రి పొందాగ్నిహోత్రి నత్తి పరికి, శ్రీపటూరినత్యం కుమారుడు చిరంజీవి వెంకటాచారుకు ఒకటవ తేదీన వివాహం జరిగినది.

తన ప్రతినిధి మృతి గురించి బాన్‌కు వార్త చేరలేదట

బాన్, మే 6— వియత్నాంగ్ దళాలు నిన్న చేసిన దాడిలో సైగాన్‌లోని తమ రాయబారి కార్యాలయం ప్రథమ కార్యదర్శి బారన్‌వాన్ కాలెర్‌బర్గ్ మరణించినట్టు తమ ఎంబసీ నుంచి నిన్న సాయంత్రం వరకు ఎటి సమాచారం అందలేదని పశ్చిమజర్మనీ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

బారన్‌వాన్ కాలెన్‌బర్గ్ అనివాహకుడు అని 1965 నుంచి సైగాన్ ఎంబసీలో పని చేస్తున్నారని రాయబారి భోగట్టా.

పశ్చిమదిశలో ఉత్తరప్రాంతం పట్టణమైన హూలో ఉగాది సందర్భంలో గెరిల్లాలు వాగించిన తీవ్రమైన దాడులలో నిన్నరు పశ్చిమ జర్మనీ డిప్లొమాట్లు మరణించారు.

హానోయ్ — వాషింగ్టన్ ఒప్పందం ; నేపాల్ హర్షం

కఠ్మండూ, మే 6— వారిపై వియత్నాం ప్రాథమిక శాంతి చర్చలు జరపడానికి హానోయ్, వాషింగ్టన్ అంగీకరించినందుకు నేపాల్ హర్షం ప్రకటించింది.

ఈ చర్చలు వియత్నాంలో శాంతి పునరుద్ధరణకు దోహదకరం కాగలవన్న ఆశాభావాన్ని విదేశాంగ శాఖ ప్రతినిధి నిన్న ఇక్కడ వ్యక్తం చేశారు.

శాంతి సంస్థాపనకు జరిగే కృషిని శాముపూర్తిగా బలపరచగలమని ప్రధాని మార్య బహదూర్ షా హామీనిచ్చారు.

నిక్షేపం

పశ్చిమ జర్మనీ రాజధాని బాన్‌లో ఒక ఇంటి నేలమాళిగలో ఒక టన్ను పేలుడు పదార్థం కనుగొనబడినట్టు పోలీసులు తెలిపారు.

డెడ్‌సీ సమీపంలో సంఘర్షణ

ఇజ్రాయెల్‌కు విశేషసన్నాహాలు

బెరూట్, మే 6— మే రెండవ తేదీ రాత్రి ఆబ్ దళాలకు, ఇజ్రాయెల్ సేనలకు మధ్య జరిగిన పోరాటంలో 70 మంది ఇజ్రాయెలీ సైనికులు మరణించడమో, గాయపడడమో జరిగినవని, 10 మంది అరబ్‌లు మరణించారని వార్తా సంస్థ ఎ.పి. ఈ సమాచారాన్ని ప్రకటించింది.

డెడ్‌సీకి దక్షిణదిశగా ఈ సంఘర్షణ జరిగింది. ఆ ప్రకటనలో పేర్కొన్నదేమనగా ఆబ్ స్థావరంపై రెండవ తేదీ రాత్రి ఇజ్రాయెల్-సైనికులు అకస్మాత్తుగా దాడి చేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇజ్రాయెల్ ఆక్రమిత జోర్డాన్ ఓడరేవులో సమ్మె

జెరూసలెం, మే 6— జెరూసలెంలో గత గురువారం జరిగిన సైనిక సమ్మెలను పరిగణనలో తీసుకుని అని జోర్డాన్ ఓడరేవులో సమ్మె తన్నిన వారిపై ఇజ్రాయెలీ సైనికులు తీవ్రంగా విరుచుకుపడ్డారు.

కొత్తగుండె అమర్చిన రోగి మరణం

పాలో ఆల్టో కాలిఫోర్నియా, మే 6— మంగళవారం గుండె మార్పిడి చికిత్స చేయించుకొన్న ఎనిమిదవ రోగి తొలుత రక్షణలో నున్న రాత్రి మరణించాడు. అయితే గత రెండు రోజుల క్రితం శస్త్రచికిత్సకు తరలించే అవసరం ఏర్పడింది. గత్యంతర అయినప్పుడు మరణించాడు. దాతవల్ల అయిన గుండెను మార్చివేసారు. దాతవల్ల అయిన గుండెను మరణించాడు.

ఢిల్లీ సందర్శన సందర్భంలో మొన్న మలేసియా ఉప ప్రధాని టున్ అబ్దుల్ రజాక్ రాష్ట్రపతి జాకీర్ హుసేన్‌ను కలుసుకున్నారు

మార్క్సిజాన్ని వక్రంగా చిత్రిస్తున్న మావో

చైనా దుడుకు విధానాలను కమ్యూనిస్టులు సమష్టిగా ఎదుర్కొనాలని సుస్లోవ్ ఉద్ఘాటన

మాస్కో, మే 6—

మావో సేటుంగ్ మార్క్సిజాన్ని వక్రంగా చిత్రిస్తున్నారని, "సమష్టి చర్యల ద్వారా" మార్క్సిస్టు సిద్ధాంతాన్ని పరిరక్షించడం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం కర్తవ్యమని సోవియెట్ యూనియన్ ప్రధాన సిద్ధాంతవేత్త సుస్లోవ్ నిన్న ఉద్ఘాటించారు.

కార్ల్ మార్క్స్ 150 వ జన్మదినోత్సవ సందర్భంలో క్రెమ్లిన్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఈ సమావేశానికి సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ ప్రభృతులు హాజరైనారు.

ఈ ఏడాది నవంబరులో మాస్కోలో జరగనున్న ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల 8వ రాగ్రగసభలో చైనాతో సహా దాదాపు సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ లేవనెత్తిగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

శతాబ్ద సభ సన్నాహాలలో సోవియెట్ ప్రతినిధులకు సుస్లోవ్ నాయకుడు.

సుస్లోవ్ తన ప్రసంగంలో ఇలా అన్నారు:

"మావో సేటుంగ్ ముఠా కార్యకలాపాలు మార్క్సిజాన్ని వక్రంగా చిత్రించేవిగాను, అతివాద దుందుడుకు విధానాలుగాను వున్నవి.

"సోవియెట్" రిజనిజానికి వ్యతిరేకంగా మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంతాలను కాపాడడానికి దోహదపడుతున్నవి పేర్కొంటూ, మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంతాలనే తలదన్నేవిగా వున్నాయి. మావో సేటుంగ్ సిద్ధాంతాలే అన్నంటంటం గొప్పవని ప్రచారం చేయడం ద్వారా అత్యహంకారానికి ఒడిగడుతున్నారు.

"మార్క్సిస్టు, లెనినిస్టు సిద్ధాంతాన్ని పరిరక్షించడానికి సమష్టి కృషి చేయడం తమ ప్రధాన కర్తవ్యమని కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీలు భావిస్తున్నవి."

కిచ్ సత్యాగ్రహం

185 మంది వలంటీర్ల సిద్ధ ప్రాంతంలో ప్రవేశం

బుకా, మే 6 — కిచ్ ట్రెజ్యురర్ అధ్యక్షుడు అమలు పరచనగా నేటి ఉదయం 185 మంది వలంటీర్లు రాతి అప్ కిచ్‌లోని సిద్ధప్రాంతాలలోకి ప్రవేశించారు.

